క్లుప్తంగా

హెల్త్ కార్డుల పంపిణీ



మాట్లాడుతున్న వైద్యుడు మల్లికార్జునరావు

కొయ్యూరు: మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో గురువారం విద్యార్థులకు వైద్య పరీక్షల చేశారు. నర్సీపట్నానికి చెందిన చెందిన ఉమా నారాయణ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో డాక్టర్ పి.మల్లికార్జునరావు విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి, పలు ఆరోగ్య సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలకు చెందిన 480 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులను అందజేస్తామన్నారు.కార్డుల ద్వారా రాయితీపై వైద్యం అందజేస్తామన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తం



మధురమామిడిలో స్థానికుల వివరాలు నమోదు చేస్తున్న డాక్టర్ విఘ్నేష్

జి.మాడుగుల: సొలభం పంచాయతీ మధుర మామిడి గ్రామంలో డాక్టర్ విఘ్నేష్ ఆధ్వర్యంలో గురువారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి గ్రామస్తుల ఆరోగ్య వివరాలను సేకరించారు. అవసరమైన వారికి వైద్య సేవలందించారు. ఆరోగ్య జాగ్రత్తలను వివరించారు. సీహెచ్‌వో దీపిక, హెల్త్ అసిస్టెంట్ మత్స్యరాస లక్ష్మపతిరాజు, డీఈవో ఎం.రామచంద్రరాజు, 104 పైలెట్ భరత్ తదితరలున్నారు.

భారీ అన్నసమారాధన

రాజవొమ్మంగి: స్థానిక షిర్డీసాయిబాబా మందిరం వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఆలయం వద్ద భారీ అన్నసమారాధన నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చి ప్రసాదాన్ని స్వీకరించినట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సాయిబాబాకు ప్రత్యేక పూజలు చేశామన్నారు. బాబాను ప్రత్యేకంగా అలంకరించినట్టు పేర్కొన్నారు.

అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు

మారేడుమిల్లి : బోదులూరులోని సచివాలయం వద్ద గురువారం రాత్రి అయ్యప్పమాలధారులు ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాన్ని ఏర్పాటుచేసి విద్యుత్ దీపాలతో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. గురు స్వామి పుచ్చల వీరన్న స్వామి ఆధ్వర్యంలో జరిగిన పడిపూజ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు, అయ్యప్పస్వామి మాలధారులు తరలివచ్చారు.


ఎమ్మెల్యే పాల్గుణ పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

డుంబ్రిగుడ: మండలంలోని పోతంగి పంచాయతీ పనసపుట్టు గ్రామానికి లచ్చు అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. వైఎస్సార్ సీపీ నాయకుడు, పోతంగి పంచాయతీ సర్పంచ్ వెంకటరావు కుటుంబసభ్యుడైన లచ్చు మృతి సమాచారం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గ్రామానికి వెళ్లి లచ్చు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబసభ్యులను పరామర్శించి, ఓదార్చారు. సర్పంచ్ వెంకటరావు, నాయకులు సింహాచలం, కృష్ణారావు , మండల పార్టీ అధ్యక్షుడు మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడు గణపతి, నాయకులు జగ్గునాయుడు, శ్రీరాములు తదితరులున్నారు.

ఉచిత గ్యాస్ కనెక్షన్



స్టౌవ్‌లను పంపిణీ చేస్తున్న నేతలు

గంగవరం : పేద మహిళలకు ప్రధానమంత్రి ఉజ్వల పథకంలో ఉచితంగా గ్యాస్ కనెక్షన్ మంజూరవుతుందని నెల్లిపూడి ఇండియన్ గ్యాస్ గ్రామీణ వితరక్ రాజ్యలక్ష్మి తెలిపారు. కంపెనీ ఆధ్వర్యంలో పలువురు లబ్ధిదారులకు స్టౌవ్‌లను నాయకుడు, ఏసు, అరకు పార్లమెంట్ జిల్లా కార్యదర్శి ఏడుకొండలు పంపిణీ చేశారు.

సంక్షేమ సారథి సీఎం జగన్



దుర్గంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, నేతలు



గుమ్మలో సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు స్వామి



దారెలలో పథకాలపై అవగాహన కల్పిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్,నేతలు



చిట్టింపాడులో పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ రమేష్, జెడ్పీటీసీ నూకరాజు, నేతలు



బలపంలో పార్టీ జెండా ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు రవి, సర్పంచ్ రమేష్‌నాయుడు

కొయ్యూరు: ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్ధి కొనసాగాలంటే మళ్లీ జగన్‌ను ముఖ్యమంత్రిగా చేయాలని ఎంపీపీ బడుగు రమేష్, జెడ్పీటీసీ సభ్యుడు వారా నూకరాజు కోరారు. మండలంలోని బూదరాళ్ల, చిట్టింపాడు, గడబపాలెం గ్రామాల్లో గురువారం జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందిస్తున్న సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని అభివర్ణించారు. మండలంలోని విస్తారంగా అభివృద్ధి జరిగిందన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. మన్యంలో ఎక్కడ కూడా కనీస అభివృద్ధి చేపట్టలేదన్నారు. పంచాయతీలో 30 మంది వలంటీర్లునిత్యం ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. శివారు గ్రామాలకు రహదారులు నిర్మించడంతో ప్రజల రవాణా కష్టాలు తీరాయన్నారు. మండల కన్వీనర్ బి.సుధాకర్, జిల్లా పార్టీ కార్యదర్శి జి.సత్యనారాయణ, సర్పంచ్‌లు ఉల్లి నర్సమ్మ, నేమని నూకాలమ్మ, సోమన్నదొర, సాగిన సంజీవ్, ఎంపీటీసీ సభ్యులు కుమారి, అప్పారావు, నేతలు నారాయణ, సచివాలయ కన్వీనర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. పార్టీ జిల్లా కార్య నిర్వాహక సభ్యుడు రీమెల గంగాధర్ ఆధ్వర్యంలో బంగారంపేటలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రచారం చేశారు.

అనంతగిరి: మండలంలోని గుమ్మ పంచాయతీ కేంద్రంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నీలవేణి, మండల పార్టీ అధ్యక్షుడు రేగబోయిన స్వామి ఇంటింటికీ వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సర్పంచ్ రాములమ్మ, కో–ఆప్షన్ సభ్యుడు మదీనా, నాయకులు లక్ష్మణరావు, కృష్ణమూర్తి, కన్వీనర్ నవీన్, గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముంచంగిపుట్టు: దారెల గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి మల్లికార్జున్, మండల జేసీఎస్ కన్వీనర్ కొండలరావు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రమేష్, నేతలు పులిరాజు, గౌరిశంకర్, ప్రభు, కామేష్ తదితరులు పాల్గొన్నారు.

హుకుంపేట: మండలంలోని దుర్గం పంచాయ కేంద్రాంలో జరిగిన పల్లెకు పోదాం కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రామకృష్ణ తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు పాంగి సింహాచలం, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.కొండలరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బి, సర్పంచ్ పాతుని రవణమ్మ, ఎంపిటీసీ సభ్యురాలు కిల్లో మీనా, నాయకులు జయరామ్, మురళి, సాంబ, వెంకట్, రాజారావు, కన్వీనార్లు చందనపాత్రుడు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిరూరల్: మండలంలోని బలపం పంచాయతీలో గురువారం జరిగిన కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మోరి రవి, సర్పంచ్ కొర్ర రమేష్‌నాయుడు తదితరులు పార్టీ జెండా ఆవిష్కరించారు. ఎంపీటీసీలు అచ్చమ్మ, బాబూరావు, ఉపాధ్యక్షుడు కామరాజు, కన్వీనర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

వై.రామవరం: చింతలపూడి గ్రామంలో జరిగిన ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఎంపీపీ కడబాల ఆనందరావు , జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీలు ముర్ల జోగిరెడ్డి, వలాల విశ్వమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు వీరమళ్ల సుబ్బలక్ష్మి, సర్పంచ్ సన్యాసమ్మ తదితరులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఇంటింటికీ పర్యటించి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. పలువురు మాట్లాడుతూ అన్ని వర్గాలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందిస్తోందని, సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కన్వీనర్ అప్పారావు, నేతలు కనకరాజు, రమణమ్మ, త్రిమూర్తులు, తమ్మిరెడ్డి, నూకరాజు, తిరుపతిరెడ్డి, భారతిబాబు, బాబూరావు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: మండలంలోని కుట్రవాడ సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలితకుమారి, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ సంక్షేమం, అభివృద్ధితో సుపరిపాలన అందిస్తున్న జగన్ ప్రభుత్వానికి అందరూ మద్దతు ఇవ్వాలని మరోసారి ముఖ్యమంత్రిగా జగనన్నను గెలిపించాలని కోరారు. మండల కో–ఆప్షన్ సభ్యుడు ధర్మరాజు, జేసీఎస్ మండల కన్వీనర్ అనిల్ ప్రసాద్ (బాబీ), ఏఎంసీ డైరెక్టర్ స్మిత్, నాయకుడు లింగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ పురం: మండలంలోని రామవరం పంచాయతీ లక్ష్మీనగరం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సత్యనారాయణ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్, మానిటరింగ్ కమిషన్ సభ్యుడు చిక్కాల బాలు, సచివాలయ కన్వీనర్ రాజబాబు, ముత్యాలరావు, సోషల్ మీడియా ఇన్‌చార్జి పవన్, నాయకులు రంగారావు, రామయ్య, నర్సమ్మ, గోపి,లక్ష్మీ , రాంబాబు,రత్నాకర్, నరసింహారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కూనవరం: మండలంలోని రేగులపాడు సచివాలయంలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు గుజ్జా విజయ, నేతలు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పల్లెనిద్ర చేశారు. మాజీ వైస్ ఎంపీపీ గుజ్జాబాబు, మండల పార్టీ కార్యదర్శి భరతమూర్తి, దివాకర్, కుంజాపొట్టి, మడకం ముత్తయ్య, జీవరత్నం, తుర్రం తమ్మయ్య, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు, సాను భూతిపరులు పాల్గొన్నారు.



చింతలపూడిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ప్రజాప్రతినిధులు, నేతలు



మారేడుమిల్లిలో మాట్లాడుతున్న పార్టీ కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి



వీఆర్ పురంలో మాట్లాడుతున్న కన్వీనర్ సత్తిబాబు

బాధిత రైతులను ఆదుకోవాలి



తహసీల్దార్ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధిత రైతులు

అరకులోయ రూరల్: మండలంలో సుంకరమెట్ట పంచాయతీ దుక్కగూడ గ్రామానికి చెందిన రైతులు గురుమూర్తి, కొండ, రాము, మొద్దులకు చెందిన వరి కుప్పలు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో దగ్ధమయ్యాయి. ఈ నేపథ్యంలో ఆయా బాధిత రైతులు తహసీల్దార్ వేణుగోపాల్‌ను గురువారం కలిశారు. తమకు పరిహారం అందజేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పంట పూర్తిగా కాలిబూడిదవ్వడంతో సర్వం కోల్పోయామని లక్ష రూపాయల వరకు నష్టపోయినట్టు వాపోయారు. ప్రభుత్వం తరపున పరిహారం అందించి ఆదుకోవాలని కోరారు. గిరిజన సంఘం నాయకుడు రామరావు, బాధిత రైతు కుటుంబీకులున్నారు.

విద్యార్థులకు డ్రాయింగ్, ఆటల పోటీలు



చిత్రలేఖన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు



క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

డుంబ్రిగుడ: గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మండల కేంద్రంలోని గ్రంథాలయంలో విద్యార్థులకు చిత్ర లేఖన పోటీలు నిర్వహించారు. నిర్విహించారు. శాఖ గ్రంథాలయ అధికారి సునీత మాట్లాడుతూ వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. కేజీబీవి ప్రత్యేక అధికారి సుజాత, ఉపాధ్యాయులు కుమారి, రవీంద్ర , కొండబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మారేడుమిల్లి: గ్రంథాలయ వారోత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలను సర్పంచ్ జాకబ్, జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీ బాబు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని పిలుపునిచ్చారు. హెచ్‌ఎంలు, పీఈటీలు పాల్గొన్నారు.

ప్రతి గడపలోనూ సంక్షేమ వెలుగులు



ప్రభుత్వ సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

- పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి

సాక్షి,పాడేరు: సీఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రతి గడపకు సంక్షేమ వెలుగులను అందిస్తోందని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. పాడేరు పట్టణ పరిధిలోని గుడివాడలోని అన్ని వీధుల్లోను గురువారం సాయంత్రం నుంచి రాత్రి వరకు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి 180 గడపలను సందర్శించి ప్రభుత్వ పథకాలను ఆయా లబ్ధిదారులకు వివరించి, బుక్‌లెట్‌లను పంపిణీ చేశారు. ప్రతి నివాసంలో ఎమ్మెల్యేకు ప్రజలు ఘన స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో గిరిజనుల అభివృద్ధికి తీవ్ర నిర్లక్ష్యం నెలకొందని, వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయంలో అన్ని సంక్షేమ పథకాలతో ప్రజల అభివృద్ధి సాధ్యమైందన్నారు. ఏజెన్సీ వ్యాప్తంగా గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని, ప్రజలంతా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం వెంటే ఉన్నారన్నారు. అభివృద్ధిని కోరుకుంటున్న ప్రజలు రానున్న ఎన్నికలలోను వైఎస్సార్‌సీపీనే గెలిపిస్తారని, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం, గిరిజన ప్రాంతాలు సంపూర్ణ అభివృద్ధి చెందుతాయన్నారు.

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి సీదరి మంగ్లన్నదొర, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ కూతంగి సూరిబాబు, వైస్ చైర్మన్ కొండబాబు, డైరెక్టర్ రామ సత్యవతి, పార్టీ జిల్లా పంచాయతీరాజ్ విభాగ అధ్యక్షుడు గబ్బాడ చిట్టిబాబు, ఎంపీటీసీలు గిడ్డి విజయలక్ష్మీ, చల్లా చిట్టమ్మ ,కె.నరసింహమూర్తి, లకే రామకృష్ణపాత్రుడు, సన్యాసిరావు, కన్వీనర్లు కొట్టగుళ్లి నాగేంద్ర, లకే సత్యవతి, నాయకులు కన్నాపాత్రుడు, బాబూరావు, కొట్టగుళ్లి కొండాజీ, ,రమణ, నవీన్, ఉర్వశిరాణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో రేపు గడప గడపకు

రాజవొమ్మంగి: గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగంగా ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంత ఉదయ భాస్కర్ శనివారం మండలంలోని బడదనాంపల్లి సచివాలయ పరిధిలోని గ్రామాల్లో పర్యటించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ వివరాలు అందజేస్తు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు పంచాయతీలోని బడదనాంపల్లి, చిన రెల్లంగిపాడు, లక్కవరప్పాడు, రాజుపేట తదితర గ్రామాల్లో పర్యటిస్తారన్నారు. మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది హాజరుకావాలని కోరారు.

గ్రంథాలయ ఉద్యమకారులకు నివాళి



రంగనాథన్, నాగభూషణం చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న గ్రంథాలయాధికారి సత్యవతి

సాక్షి,పాడేరు: స్థానిక గ్రంథాలయంలో జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు విజయవంతంగా జరుగుతున్నాయి.గ్రంథాలయ శాస్త్ర పితామహుడు ఎస్.ఆర్.రంగనాధన్,ఉద్యమ నాయకుడు పాతూరి నాగభూషణం చిత్రపటాలకు గ్రంథాలయాధికారి ఎం.సత్యవతి , విద్యార్థులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

పశువులకు టీకాలు



పశువుకు టీకా వేస్తున్న పశువైద్యాధికారి రాజశ్రీ.

డుంబ్రిగుడ: గుంట గన్నెల పంచాయతీ జాకరవలస , పింపోల్‌గుడ, పొద్దపుట్టు, కూన్నపుట్టు తదితరు గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ వైద్యాధికారి రాజశ్రీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం గురువారం ఏర్పాటు చేసి పశువులకు, గొర్రె, మేకలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 200–మేకలు, 231–గొర్రెలు, 412– పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా రైతులకు మందులను అందజేశారు. వైద్యాధికారి రాజశ్రీ మాట్లాడుతూ గ్రామా ల్లో పశువులకు ఎటువంటి వ్యాధులు సోకినా, వెంటనే తమ సిబ్బందికి సమాచారం అందించి వైద్య సేవలు పొందాలన్నారు. పశుసంవర్ధక శాఖ సిబ్బంది త్రినాథరావు, జానకి ,సంజీవ్, మహేష్, అనంతరావు, అప్పారావు, రాజు, జయరాజు, మనోజ్ పాల్గొన్నారు.

పారదర్శకంగా జగనన్న పథకాలు



లబ్ధిదారులతో రద్దీగా ఉన్న బ్యాంకు

చింతపల్లిరూరల్: జగనన్న విద్య వసతి దివేన నగదును పారదర్శకంగా పంపిణీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీంతో జాయింట్ అకౌంట్ చేసుకోనేందుకు విద్యార్థులు ,తల్లులు పెద్ద సంఖ్యలో బ్యాంకులకు తరలివచ్చారు.దీంతో గురువారం బ్యాంక్‌లన్నీ రద్దీగా కనిపించాయి.జగనన్న విద్యా వసతి దీవెన నగదు ఇప్పటి వరకు తల్లుల ఖాతాలో జమ అయ్యేది. దీంతో ఈ నిధులను కొందరు తల్లులు వ్యక్తిగత అవసరాలకు వినియోగిస్తు కళాశాలల ఫీజులు చెల్లించడం లేదని గుర్తించిన ప్రభుత్వం విద్యార్థి, తల్లి ఉమ్మడి ఖాతా కలిగి ఉండాలని ఆదేశాలు జారీ చేసింది. ఖాతా చేసుకోనేందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



దారగెడ్డలో డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చెస్తున్న ఎంపీపీ రాజుబాబు,నాయకులు



సంకాడలో కల్వర్టు పనులకు శంకుస్థాపన చేసిన దేవుడు తదితరులు

హుకుంపేట: గిరి గ్రామలభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఎంపీపీ కూడా రాజుబాబు అన్నారు. మండలంలోని దుర్గం పంచాయితీ దారగెడ్డ గ్రామంలో ఎంపీపీ నిధులు రూ.5లక్షల వ్యయంతో మంజూరైన డ్రైనేజీ నిర్మాణ పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపీపీ నిధులతో గ్రామాల్లో డ్రైనేజీ, సీసీ రోడ్డు పనులతో పాటు తాగునీటి పథకాల నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యుడు ఎం.విశ్వేశ్వరరావు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కొర్ర నాగరాజు, సర్పంచ్ పాతుని రవణమ్మ, నాయకులు వెంకట్, చందనపాత్రుడు, కామరాజు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి: మండలంలోని సంకాడ పంచాయతీ వాసువాడలో కల్వర్టు నిర్మాణ పనులకు వైస్ ఎంపీపీ దేవుడు గురువారం శంకుస్థాపన చేశరాఇటీవల గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాడైన కల్వర్టుతో ఎదుర్కొంటున్న ఇబ్బందులను గ్రామస్తులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికి వివరించారు. దీంతో ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి స్పందించి రూ.10 లక్షలు మంజూరు చేశారు. దీంతో ప్రారంభించారు. దీనిపై వైస్ ఎంపీపీ, గ్రామస్తులు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మికు కృతజ్ఞతలు తెలిపారు.

జి.మాడుగుల: మండలంలో పెదలువ్వాసింగి పంచాయతీ అలగాం బిటీ రోడ్డు నుండి చిలకలపాలెం, శంకులమిద్దే, బూసిపల్లి వరకు జీఎస్‌బీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, నాయకుడు కొండపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ రోడ్డు నిధులు మంజూరుకు చొరవ చూపిన ఎమ్మెల్యేకు వారు కృతజ్ఞతలు తెలియజేశారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, జి.మాడుగుల సర్పంచ్ కిముడు రాంబాబు, సొలభం ఎంపీటీసీ కూడా చిన్నారావు, సచివాలయ కన్వీనర్ జి.పండుదొర, జెసీఎస్ మండల కన్వీనర్ ఎల్ కళ్యాణం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూర్‌బాబు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంద్రయ్య, నాయకులు సూర్యప్రకాష్‌నాయుడు, ప్రసాద్, వలంటీర్లు మత్స్యకొండబాబు, రాంబాబు పాల్గొన్నారు.

రగ్గులు, చీరల పంపిణీ



పేదలకు రగ్గులు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ పాంగి చిన్నారావు



కాశీపట్నంలో నిరుపేదలకు చీరలు, రగ్గులు అందజేస్తున్న ఉపాధ్యాయులు

అరకులోయ రూరల్: మండంలోని చొంపి పంచాయతీ పరిధిలోని కొత్తవలస, మర్రివలస, పప్పుడువలస గ్రామాల్లో పెదలబయడు పంచాయతీ మాజీ సర్పంచ్, వైఎస్సార్‌సీపీ నాయకుడు పాంగి చిన్నారావు ఆధ్వర్యంలో గురువారం 390 మంది పేదలకు రగ్గులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ పేదలను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. మాజీ ఎంపిటీసీ సభ్యులు భాస్కర్‌రావు, సుందరరావు, మాజీ సర్పంచ్‌లు ప్రకాష్‌రావు, ప్రసాద్, రాంప్రసాద్, సీతారాం, నాయకులు గురునాయుడు విజయ్‌కుమార్, రాజారావు, సుంద్రయ్య, చిన్నయ్య, అప్పన్న, జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

అనంతగిరి:మండలంలోని కాశీపట్నం పంచాయతీలోని గురువారం నిరుపేద గిరిజనులకు చీరలు, రగ్గులను ఉపాధ్యాయులు కొరతం ఈశ్వరరావు, కోడా సింహాద్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నంలోని పెందుర్తిలో ఉన్న శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామీజీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని, గిరిజన గ్రామాల్లో నిరుపేదలకు చీరలు, రగ్గులు పంపిణీ చేవామన్నారు. మరిన్ని సేవ కార్యక్రమాలు చేపతామన్నారు. మాజీ సర్పంచ్‌లు దేముడు, చిన్నయ్య, స్థానికులు ఉమామహేశ్వరరావు, సలుగు దేముడు తదితరులు పాల్గొన్నారు.